# ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక

Bullet Edition

మంగళవారం 13 జనవరి 2026 www.prajaswaramdailly.com 2 PM




## చైనా మాంజా చుట్టుకొని ఏఎస్ఐకి తీవ్రగాయాలు

డ్యూటీకి వెళ్తుండగా ఘటన

ఉప్పల్, ప్రజాస్వరం

పోలీస్ మెడకు చైనా మాంజా చుట్టుకున్నది. నల్లకుంట పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా నాగరాజు పని చేస్తున్నారు. ఉప్పల్ లోని తన నివాసం నుంచి బైక్ పై డ్యూటీకి బయలేరుగా చైనా మాంజా మెడకు చుట్టుకున్నది. దీంతో నాగరాజుకు తీవ్ర గాయాలు, కామినేని ఆస్పత్రికి తరలించారు.

# ఎంపీ ఈటల VS ఎమ్మెల్యే మర్రి

## ఇద్దరు నేతల వాగ్వాదం

**రైల్వే అండర్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన**

**తామే నిధులు తీసుకొచ్చామంటూ వాదోపవాదాలు**

మేడ్చల్,ప్రజాస్వరం

మేడ్చల్ జిల్లా మచ్చబొల్లారంలో రైల్వే అండర్ బ్రిడ్జి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో బీజేపీ, బీఆర్ఎస్ నేతలు పరస్పరం ఆరోపణలు చేసుకున్నారు. వంతెనకు నిధులు తామే తీసుకువచ్చామంటూ ఇరువర్గాలు వాదోపవాదాలు చేసుకున్నాయి. ఈ క్రమంలో ఎంపీ ఈటల




రాజేందర్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను సముదాయించారు.

## హైదరాబాద్-విజయవాడ హైవేపై లారీ పల్టీ

**భారీగా ట్రాఫిక్ జామ్**

హైదరాబాద్, ప్రజాస్వరం

హైదరాబాద్–విజయవాడ హైవేపై లారీ అదుపుతప్పి రోడ్డుకు అడ్డంగా బోల్తాపడింది. రంగారెడ్డి జిల్లా బాటసింగారం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. విజయవాడ వైపు వెళ్లే వాహనాలకు అంతరాయం కలుగుతోంది. ఓఆర్ఆర్ నుంచి ఇనామ్‌గూడ వరకు 6 కి.మీ మేర వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు అక్కడికి చేరుకుని బోల్తా పడిన లారీని తొలగించే ప్రయత్నాలు చేపట్టారు.ఈ ప్రమాదంతో భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది.



## సజ్జనార్ నేతృత్వంలో సిట్

**రెండు కేసుల విచారణ**

**హైదరాబాద్, ప్రజాస్వరం**

నారాయణపేట జిల్లా మద్దూర్, హైదరాబాద్ సీసీఎస్‌లో నమోదైన కేసులపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటుచేసింది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో 8 మందితో సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ శివధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. సిట్‌లో సభ్యులుగా నార్త్ రేంజ్ జాయింట్ సీపీ శ్వేత, చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్, హైదరాబాద్ అడ్మిన్ డీసీపీ వెంకటలక్ష్మి, సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు, విజిలెన్స్ అదనపు ఎస్పీ ప్రతాప్, సీసీఎస్ ఏసీపీ గురు రాఘవేంద్ర, సైబర్‌సెల్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రెడ్డి, సైబర్‌సెల్ ఎస్సై హరీశ్ ఉన్నారు.



**కావలి వెంకటేశ్ అనే వ్యక్తి సీఎం ఫొటోలను అసభ్యకరంగా రూపొందించి వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశాడు. దీనిపై కాంగ్రెస్ నేత గుల్ల నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల 11న కేసు నమోదైంది.తాజాగా మహిళా ఐఏఎస్‌ను కించపరుస్తూ వార్తలను ప్రచారం చేయడంపై సీసీఎస్‌లో కేసు నమోదు చేశారు. ఐఏఎస్ అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు రెండు తెలుగు న్యూస్ ఛానళ్లతో పాటు ఏడు యూట్యూబ్ ఛానళ్లపై బీఎన్ఎస్ 75, 78, 79, 351(1), 351(2) సెక్షన్ల కింద కేసులు పెట్టారు.**

# ప్రజలను భయపెట్టే పరిస్థితిని మేంఆమోదించబోం

**కుక్క కాటుకు.. భారీ పరిహారం**

**రాష్ట్రాలకు సుప్రీంకోర్టు హెచ్చరిక**

ఢిల్లీ, ప్రజాస్వరం



"ఏదైనా సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణిస్తే.. అప్పుడు ఎవరిని బాధ్యుల్ని చేయాలి?.. ఆ ప్రాణనష్టానికి సదరు సంస్థ బాధ్యత వహించదా? వీధి కుక్కల బెడదను నివారించేందుకు రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రతి కుక్క కాటుకు, కుక్కల దాడిలో జరిగిన ప్రతి మరణానికి గానూ ఆయా రాష్ట్రాలపై మేం నిర్దేశించిన భారీ పరిహారాలను చెల్లించాలి" అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాలపై భారీ జరిమానాలు వేస్తామని హెచ్చరించింది.

**"మీకు శునకాలపై అంత ప్రేమ ఉంటే.. వాటిని మీ ఇంటికి తీసుకెళ్లి పెంచుకోండి. వీధి కుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని అంటున్నారు. మీ భావోద్వేగం కేవలం కుక్కల పైన మాత్రమేనా? మేం మనుషుల గురించి కూడా సమానంగా ఆందోళన చెందుతున్నాం. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయపెట్టే పరిస్థితిని మేం ఆమోదించబోం" అని వీధికుక్కలకు ఆహారం పెట్టే వారి గురించి మాట్లాడింది. దేశవ్యాప్తంగా వీధి కుక్కల దాడుల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో గతేడాది నవంబరులో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, క్రీడా సముదాయాలు, ఇతర బహిరంగ ప్రదేశాల సమీపంలోని వాటిని షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది.**

## బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ

**రూ. 3 లక్షల సాయం**

**ఘనపూర్ గ్రామంల రైతు రాజిరెడ్డి ఆత్మహత్య**

**నంగునూరు, ప్రజాస్వరం**

అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరామర్శించారు. రూ. 3 లక్షల ఆర్థిక సాయం అందజేశారు.

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఘనపూర్ గ్రామంలో రాజిరెడ్డి అనే రైతు ఆత్మహత్య ఇటీవల సూసైడ్ చేసుకున్నాడు. విషయం తెలుసుకుని రాజిరెడ్డి కుటుంబసభ్యులను



పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.



## దేశవ్యాప్తంగా గిగ్ వర్కర్లకు ఊరట

ఢిల్లీ, ప్రజాస్వరం

దేశవ్యాప్తంగా గిగ్ వర్కర్లకు ఊరట లభించింది. 10 నిమిషాల ఆన్లైన్ డెలివరీ నిర్ణయం ఎత్తివేత వేసింది. డెలివరీ బాయ్స్ కి ఊరటనిచ్చేలా కేంద్రం చర్యలు తీసుకున్నది. 10 నిమిషాల్లోనే డెలివరీ అంటూ ప్రకటనలు ఇవ్వొద్దని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

## ఇన్నయ్య ఇంట్లో ఎన్ఐఏ సోదాలు

**ఇప్పటికే చంచల్ గూడ జైల్లో గాదె**

**హైదరాబాద్, ప్రజాస్వరం**

గాదె ఇన్నయ్య ఇంట్లో ఎన్ఐఏ సోదాలు చేసింది. జాఫర్ గఢ్ లో గాదె ఇన్నయ్య ఆశ్రమం, ఇంట్లో సోదాలు చేసింది. మావోయిస్టులకు మద్దతు ఇస్తూ ప్రజలను ప్రేరేపించారని ఇప్పటికే గాదె ఇన్నయ్య అరెస్ట్ చేయడం విదితమే. ప్రస్తుతం చంచల్గూడ జైల్లో ఇన్నయ్య ఉన్నారు. 5 రోజుల కస్టడీకి అడిగింది.

ఈనెల 16న తీర్పు నాంపల్లి కోర్టు ఇవ్వనుంది.




**పంతంగి టోల్ ప్లాజా వద్ద ట్రాఫిక్ జామ్**

పంతంగి టోల్ ప్లాజా వద్ద మరోసారి భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. టోల్ ప్లాజా నుంచి కిలోమీటర్ మేర వాహనాలు నిలిచాయి. సంక్రాంతి పండుగకు ఏపీ, తెలంగాణ వాసులు సొంతూళ్ల బాట పట్టారు. దీంతో ప్లాజా వద్ద కు భారీగా వాహనాలు తరలివస్తున్నాయి.

**హైదరాబాద్, ప్రజాస్వరం**



## రాజేంద్ర నగర్ బద్వేల్ లో అగ్నిప్రమాదం

రాజేంద్రనగర్, ప్రజాస్వరం

రాజేంద్ర నగర్ బద్వేల్ లో అగ్నిప్రమాదం జరిగింది. ప్లాస్టిక్ రీసైకిల్ గోడౌన్ లో మంటలు ఎగసిపడ్డాయి. దీంతో పరిసరాల్లో దట్టంగా పొగ వ్యాపించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికిచేరుకొని మంటలను ఆర్పివేశారు.

